ఆంధ్రజ్యోతి
6 MAY 2018

## నేడు వెయిట్ టెన్నీస్ క్రికెట్ టోర్నమెంట్

యానాం, మే 5: పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు 54వ పుట్టిన రోజును పురస్కరించుకుని వెయిట్ టెన్నీస్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు కమిడి దత్తు ప్రసాద్, పోతుల జయదీప్, దడాల శ్రీను, పంతగడ సుమన్ బాబులు తెలిపారు. మెట్టకూరు హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ముఖ్య అతిథిగా మంత్రి మల్లాడి కృష్ణారావుతోపాటు యానాం సీఐ గిడ్ల సత్యనారాయణ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి యానాం సీగల్స్ మేనేజర్ మురళీధరన్, డ్రీమ్స్ ఫౌండేషన్ ప్రతినిధి నల్లం చిన్ని, కావగంటి శేషుమన్, నవాకోనెల్ అదినేత [illegible]తోపాటు జార్జిపేట ఎంపీటీసీ మేడిశెట్టి మాధవి గిరిబాబులు సహాయ సహకారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.


విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్య బీమా పథకం ప్రారంభిస్తున్న దృశ్యం

## విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్య బీమా

యానాం, మే 5:పుదుచ్చేరిలో వివిధ శాఖలలో పని చేసి విశ్రాంతి పొందుతున్న ఉద్యోగులకు పుదుచ్చేరి ప్రభుత్వం తొలిసారిగా ఆరోగ్య బీమా పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. స్థానిక ఎమ్మెల్యే, పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు విశేష కృషితో ఈ పథకానికి అమల్లోకి తీసు కొచ్చారు. పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా 18వేల మంది విశ్రాంత ఉద్యోగులు ఉండగా వారిలో 5వేల మందికి మొదటి దశలో బీమా పథకాన్ని ప్రారంభించారు. పుదుచ్చేరిలో జరిగిన ఓ కార్యక్ర మంలో ముఖ్య మంత్రి నారాయణ స్వామి, శాసన సభ స్పీకర్ వైద్యలింగం, మంత్రి మల్లాడి కృష్ణారావులు లాంచనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఏడాది ఉద్యోగులు రూ. 4వేలు ప్రీమియం చెల్లించాలి. పుదుచ్చేరి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారం రూ 3లక్షలు మేర దేశంలో ఎక్కడైనా విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ పథకం అమలు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు నూతన మసీదు ప్రారంభం

యానాం, మే 5: స్థానిక పెర్రీ రోడ్డులో నూతనంగా నిర్మించిన మసీదును ఆదివారం ప్రారంభించనున్నారు. యానాంకు చెందిన ముస్లిం నాయకుడు హబీబుల్లా నేతృత్వంలో మసీదును నిర్మించారు. ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం మసీదును ప్రారంభించ నున్నారు. ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావుతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

## కరైకల్‌లో గవర్నర్ దిష్టిబొమ్మ దహనం

యానాం, మే 5: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ దిష్టిబొమ్మను కరైకల్‌లో పలువురు దహనం చేశారు. పుదుచ్చేరి ప్రజలకు ప్రభుత్వం అందించే ఉచిత బియ్యాన్ని గవర్నర్ అడ్డుపడుతూ ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట వీసీకే పార్టీకి చెందిన కార్యకర్తలు గవర్నర్ దిష్టిబొమ్మను దహనం చేసి కిరణ్‌బేడీకి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి 13 మందిని అదుపులోకి తీసుకున్నారు.

## దడాల రమణయ్య సేవలు చిరస్మరణీయం

యానాం, మే 5: స్వాతంత్ర్య సమరయోధుడు దడాల రమణయ్య (రఫేల్)కు యానాంలో అధికారులు, నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు. శనివారం ఆయన వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిపాలనాధికారి కార్యాలయం ఎదురుగా ఉన్న రమణయ్య విగ్రహానికి ప్రభుత్వాసుపత్రి డీడీ డాక్టర్ ఎంవీపీఎస్ ప్రసాద్, మున్సిపల్ కమి షనర్ గౌరి సరోజ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.రమణయ్య చేసిన సేవలను విద్యార్థులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు


దడాల రమణయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

సాక్షి
6 MAY 2018

## రమణయ్య పోరాటం యువతకు స్ఫూర్తిదాయకం

యానాం: ఫ్రెంచివారిని ఎదిరించి యానాంకు స్వాతంత్ర్యసముపార్జనలో కీలకపాత్ర వహించిన దడాల రమణయ్య(రఫేల్) 27వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట వున్న రమణయ్య కాంస్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి పరిపాలనాధికారి మద్దింశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ అప్పట్లో ఫ్రెంచివారి ఆధీనంలో వున్న యానాంను భారతదేశంలోనికి విలీనం చేయడానికి 1954 జూన్ 13న రమణయ్య చేసిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. పలువురు అధికారులు రమణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుబ్బ గౌరీసరోజ, పీఆర్‌పి కొత్త సత్యనారాయణ, నారద తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. స్వాతంత్ర్య సమరయోధుడు దడాల రమణయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆర్ఏటి కార్యాలయం వద్ద వున్న ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జగడం వెంకటేశ్వరరావు, జనరల్‌సెక్రటరీ నల్లా సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## మెడికల్ ఇన్సూరెన్స్‌తో ఆరోగ్య భీమా

యానాం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన కంట్రిబ్యూటరీ మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్ విశ్రాంత ఉద్యోగుల దంపతులకు ఆరోగ్యానికి భీమాగా ఉపయోగపడుతుందని సీఎం నారాయణసామి పేర్కొన్నారు. శనివారం ఆయన హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా విశ్రాంత ఉద్యోగులు, వారి దంపతులకు ప్రవేశపెట్టిన మెడికల్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఆయన పుదుచ్చేరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రథమంగా విశ్రాంత ఉద్యోగులకు ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ప్రారంభించామని, పుదుచ్చేరి వ్యాప్తంగా నాలుగు రీజియన్లలోని యానాం, పుదుచ్చేరి, మాహే, కారైకల్ ప్రాంతాల్లోని మొత్తం 18వేలమంది పెన్షన్‌దారులలో మొదటి దశలో 5,500 మంది పెన్షన్ దారులుకు ఈ పథకం వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వున్న 6వేల ఆస్పత్రుల్లో కేవలం వారి గుర్తింపు కార్డు చూపి నగదురహిత వైద్యాన్ని చేయించుకోవచ్చునని అన్నారు. ఈ పథకం మే1, 2021వరకు అమలులో వుంటుందని రూ.3.5లక్షల ఇన్సూరెన్స్ అమౌంట్ వరకు వైద్యం చేయించుకోవచ్చునని పెన్షన్‌దారులు ప్రథమసంవత్సరం రూ.4,248 ప్రీమియం చెల్లించాలన్నారు. త్వరలో ఎండీ ఇండియా థర్డ్‌పార్టీ అడ్మినిస్ట్రేటర్‌గా వుంటుందని గుర్తింపుపొందిన ఆస్పత్రులు, ఎన్ఐఎ, టీపీఏ వివరాలు హెల్త్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో వున్నాయన్నారు. టీపీఏ త్వరలోనే ఐడెంటిటీ కార్డులు విడుదల చేస్తుందని కస్టమర్ కేర్ నెంబర్లు 73737 03195, 73737 03195 ద్వారా వివరాలు తెలుసుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో స్పీకర్ వైద్యలింగం, పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు, డీఎం జయంతి పాల్గొన్నారు.

## విధులకు హాజరుకాకపోతే జీతాలు చెల్లించరు

### పీటీడీసీ సిబ్బందికి మంత్రి మల్లాడి హెచ్చరిక

యానాం: పుదుచ్చేరి టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(పీటీడీసీ) ఉద్యోగులు నిరసన విరమించి తిరిగి విధులకు హాజరుకాకపోతే జీతాలు చెల్లించరని పుదుచ్చేరి పర్యాటక మంత్రి మల్లాడి కృష్ణారావు ఆందోళనకారులను హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా విధులు బహిష్కరించి ఏప్రిల్ 25నుంచి ఉద్యోగులు చేస్తున్న ఆందోళనతో పీటీడీసీ సుమారు రూ.5కోట్ల మేర నష్టం వచ్చిందన్నారు. తక్షణం ఉద్యోగులు విధులకు హాజరుకావాలని కోరారు. చిన్నంబార్ ప్రభుత్వ బోట్‌హౌస్ సమీపంలో మరో ప్రైవేట్ బోట్‌హౌస్ నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని నిరసిస్తూ ఉద్యోగులు ఆందోళన చేస్తున్న సంగతి విదితమే.

## ఈపీఎఫ్‌లో నమోదు కాని 2వేల మంది పెన్షనర్లు

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా సుమారు 2వేల మంది పెన్షన్‌దారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్(జీవించి యున్నట్లు సర్టిఫికెట్) ఇవ్వకపోవడంతో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్) రిజిస్టర్‌లో నమోదు కాలేకపోయారని అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ దిండి వంశీ కృష్ణ శనివారం విలేకరులకు తెలిపారు. చాలామంది మొదటిసారి పెన్షన్‌దారులుగా వున్నవారిలో దీనిపై సరియైన అవగాహన లేకపోవడం కారణం చేత సంబంధిత లైఫ్‌సర్టిఫికెట్‌ను అనుకున్న సమయానికి ఇవ్వలేకపోవడం, కొంతమంది చనిపోయిన కేసులు వుండటంతో ఈ సమస్య వచ్చిందన్నారు. దీంతో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వనివారు 3నెలలపాటు పెన్షన్ తీసుకోలేరని అదిశెస్తే దానిద్వారా రిజిస్ట్రేషన్ చేసి ఎరియర్ సొమ్మును ఇస్తారన్నారు. రిజిస్ట్రేషన్‌కు ఆధార్‌కార్డు, బ్యాంక్‌పాస్‌బుక్, మొబైల్‌నెంబర్, పెన్షన్‌పేమెంట్ ఆర్డర్ నంబరు వుండాలని తెలిపారు.

## నేటి నుంచి నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్

యానాం: పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు 54వ పుట్టినరోజును పురస్కరించుకుని మెట్టకూరు హైస్కూల్ గ్రౌండ్‌లో వెయిట్ టెన్నిస్ బాల్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ కముడి దత్తుప్రసాద్, పోతుల జయదీప్, దడాల శ్రీను,పంతగడ సుమన్ బాబు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం నుంచి జరిగే పోటీలను మంత్రి మల్లాడి కృష్ణారావు, సీఏ గిడ్డసత్యనారాయణ ప్రారంభించనున్నారని తెలిపారు. పోటీల్లో యానాం పరిసరప్రాంతాలకు చెందిన 60 జట్లు పాల్గొననున్నాయని తెలిపారు. మ్యాచ్‌లకు సంబంధించి డ్రాలను స్థానిక అంబేద్కర్ నగర్ బుద్ధాపార్క్ వద్ద తీశారు. స్పాన్సరర్లు యానాం సీగల్స్ మురళీధర్, డ్రీమ్స్‌న్యూ లీ రంగనాయకులు, శేషసుమన్, మేడిశెట్టి మాధవిగిరిబాబు, నవాజ్ సెల్ పాయింట్ వ్యవహరిస్తున్నారని అన్నారు.

## వృత్తినైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి

యానాం: శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసులు తమ వృత్తినైపుణ్యతను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ ఉండాలని సీఏ గిడ్డ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక జీఎంసీ బాలయోగి గ్రౌండ్‌లో పోలీసుల నెలవారీ పరేడ్‌లో భాగంగా జరిగిన మార్చ్‌పాస్ట్‌లో ఆయన పాల్గొని వివిధ సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెపన్ పట్టుకోవడం, ఉపయోగించడం తదితర మెళకువలను పోలీసులకు సూచించారు. అదేవిధంగా మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్న పోలీసులను ఆయన పరిశీలించారు. ఈ పరేడ్‌లో ఇండియన్ రిజర్వు బెటాలియన్(ఐఆర్‌బీ), హోమ్‌గార్డులు అన్ని విభాగాల పోలీసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కట్టాసుబ్బా రాజు, బదుగు కనకారావు, బీట్‌ఆఫీసర్ కె.మధు తదితరులు పాల్గొన్నారు.



జీఎంసీ బాలయోగి స్టేడియంలో నెలవారీ పరేడ్‌ను నిర్వహిస్తున్న పోలీసులు

6 MAY 2018

# రమణయ్యకు నివాళి







యానాం, మే5(వెలుగు విలేకరి): స్వాతంత్ర్యసమరయోధుడు, యానాం విమోచన కోసం పోరాడి స్థానిక నేత దడాల రమణయ్య(రఫేల్) వర్ధంతిని సమాచారశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి ఇన్‌చార్జి పరిపాలనాధికారి డాక్టర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ గౌరిసరోజ, ఇతర నాయకులు, కుటుంబసభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫ్రెంచివారి కాలంలో యానాంలో జరిగిన అనేక పోరాటాలకు రమణయ్య నాయకత్వం వహించి జైలు జీవితం గడిపారని, ప్రజల నుండి ఆయనకు మద్దతు ఎక్కువగా ఉండేదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యానాంలో పలు సేవలు అందించారని, కమలానెహ్రూ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు ఆయన చరిత్రను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజానాయకులు పాల్గొన్నారు.




# ఎనీటైమ్ మూతే!

యానాం, మే5(వెలుగు విలేకరి): అరచేతిలో స్వర్గం చూపించటం అంటే ఇదేనేమో! నోట్ల రద్దు, కొత్త నోట్ల జారీ ప్రక్రియ అనంతరం అందరికీ కావాల్సినంత డబ్బు అందుబాటులో ఉంటుందని ప్రకటించిన కేంద్రప్రభుత్వం ఆ తరువాత కాలంలో సామాన్యులకు డబ్బులు అందకుండా చేస్తోందనడానికి నిదర్శనాలు ఈ చిత్రాలు. ఒకప్పుడు 100 రూపాయలను కూడా ఏటిఎంల ద్వారా తీసుకునే వారు ప్రస్తుతం రెండు వేల రూపాయలు కావాలంటే 200 ఏటిఎమ్ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణాలు చేయవలిసివస్తోంది. డిజిటల్ మనీ విధానం ద్వారా చెల్లింపులు జరపాలని ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం అందుకు తగిన సదుపాయాలు కల్పనలో పూర్తిగా విఫలమైంది. ఒకప్పుడు నగదు యంత్రాల వద్ద నుండి డబ్బులు తీసుకునేవారు. ఇప్పుడు అక్కడక్కడా మాత్రమే క్యాష్ వుంటోంది. ఒకప్పుడు ఏటిఎమ్‌ల వద్ద రక్షణ సిబ్బంది కాపలా ఉండేవారు. ఇప్పుడు కుక్కలు కాపురాలు వుంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు ముందుకు పోతుంటే మన దేశం తిరిగి పాత కాలం నాటి స్థితికి వెళుతోందనే అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. మన డబ్బు మనకి ఇవ్వటానికి బ్యాంకులు పెడుతున్న షరతులకు భయపడి సామాన్య ప్రజానీకం బ్యాంకులు అంటే బెంబేలెత్తిపోతున్నారు.



ఈనాడు 6 MAY 2018

**యానాం:** వర్షం వచ్చిందంటే యానాంలోని రాజీవ్ గాంధీ బస్ కాంప్లెక్స్ వద్ద నీరు నిలిచిపోతోంది. రథం షెడ్డు నుంచి బస్సు కాంప్లెక్స్ ప్రాంతం వరకు వాన నీరు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. దీంతో అక్కడ అపరిశుభ్రంగా మారుతోంది. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆరోగ్య బీమా పథకం ప్రారంభం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ప్రభుత్వం నుంచి పింఛను అందుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు కల్పించేందుకు వీలుగా విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకాన్ని ముఖ్యమంత్రి వి.నారాయణసామి అసెంబ్లీ ప్రాంగణంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు వైద్య బీమా కల్పించేందుకు ముందుకొచ్చిన న్యూఇండియా అష్యూరెన్స్ కంపెనీతో మూడేళ్లపాటు పథకం నిర్వహణకు ఒప్పందాన్ని ప్రభుత్వం కుదుర్చుకుంది. మొత్తం 18 వేల మంది విశ్రాంత ఉద్యోగులు ఉండగా తొలి విడతలో 5,500కి అమలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 6 వేల ఆసుపత్రుల్లో రూ.3.50 లక్షల వరకు వైద్య సహాయం పొందవచ్చు. ప్రీమియం కింద ఏడాదికి రూ.4,248 చెల్లించాల్సి ఉంటుంది. ఎంతో కాలంగా ప్రయత్నిస్తున్న బీమా పథకం ఇప్పటికి అమలు చేయడం సంతోషంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ డైరెక్టర్ కె.వి.రామన్ పాల్గొన్నారు. రాజ్‌భవన్ నియోజకవర్గంలో కేంద్ర పర్యాటకశాఖ నిధులతో చేపట్టనున్న రూ.19.83 కోట్ల నిర్మాణ పనులకు మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ భూమిపూజ చేశారు.

## గ్యాస్ గిడ్డంగి నిర్మాణంపై ఫిర్యాదు

మెట్టకూరు (యానాం): అభ్యంతరాలను పట్టించుకోకుండా సీతంపేట కాలనీ వద్ద నిర్మించిన హెచ్‌పీ గ్యాస్ కంపెనీ గిడ్డంగిని ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని శనివారం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీకి ప్రజలు వినతిపత్రం పంపించారు. ఇప్పటికే తమ గ్రామం వద్ద భారత్ గ్యాస్ కంపెనీ గిడ్డంగి 2008 నుంచి ఉందని, 2012 జనవరి 27న జరిగిన రీజెన్సీ విధ్వంసం ఘటన సమయంలో పరిశ్రమను తగులబెట్టినపుడు సదరు మంటలు గ్యాస్ గిడ్డంగి వరకు రావడంతో అవి పేలిపోతాయన్న భయంతో ప్రాణాలను అరచేతితో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు పారిపోయామన్నారు. ఇలాంటి పరిస్థితిలో హెచ్‌పీ గ్యాస్ గొడౌన్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం గ్రామస్థులకు లేదన్నారు. ఈ విషయంలో స్థానిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని సీతంపేట వాసులు విజ్ఞప్తి చేశారు.

## కిరణ్‌బేడీ దిష్టిబొమ్మ దహనం

**యానాం:** పుదుచ్చేరి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని అడుగడుగునా అడ్డుకుంటున్నారని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ దిష్టిబొమ్మను విడుదలై చిరుతగళ్ కట్చి కార్యకర్తలు శనివారం కారైకాల్ కలెక్టరేట్ వద్ద దహనం చేశారు. బియ్యం పంపిణీ నిమిత్తం రూ.22 కోట్ల మొత్తాన్ని మధ్యంతర బడ్జెట్‌లో కేటాయించగా, మూడు నెలల కాలానికి బియ్యం విడుదలకు ఏప్రిల్ 16న ఆదేశాలు ఇచ్చి తిరిగి పంపిణీ కాకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ విడుదలై చిరుతగళ్ కట్చి కార్యకర్తలు కలెక్టరేట్‌లోకి దూసుకుపోయారు. ఈ సందర్భంగా పోలీసులు 13 మంది కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు.

## దడాలకు నివాళి

**యానాం:** ఫ్రెంచ్ పాలన నుంచి యానాం విమోచనానికి కృషి చేసిన స్వాతంత్ర్య సమర యోధుడు దడాల రమణయ్య (రఫేల్) వర్ధంతిని సమాచారశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయానికి అభిముఖంగా ఉన్న దడాల విగ్రహానికి ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి ఎం.వి.ఎస్. ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ గుబ్బ గౌరీసరోజ, మోకా బాబూరావు, ద్రాక్షారపు నారద తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## నేటి నుంచి క్రికెట్ పోటీలు

మెట్టకూరు (యానాం), న్యూస్‌టుడే: మంత్రి మల్లాడి కృష్ణారావు పుట్టినరోజును పురస్కరించుకుని వెయిట్ టెన్నిస్ నాకౌట్ క్రికెట్ పోటీలు మెట్టకూరులోని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించనున్నారు. ఆదివారం నుంచి పోటీలు జరుగుతాయని నిర్వాహకుడు కమిడి దత్తుప్రసాద్ తెలిపారు. మొత్తం 30 యానాం జట్లు, తాళ్లరేవు, కాజులూరు, ఐ.పోలవరం, ముమ్మిడివరం తదితర ప్రాంతాలకు చెందిన మరో 30 జట్లు పాల్గొంటాయన్నారు. పోటీల నిర్వహణ నిమిత్తం స్థానిక అంబేడ్కర్‌నగర్ బుద్ధా పార్కులో శనివారం డ్రాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతుల జయదీప్, దడాల శ్రీను, పంతగడ సుమన్ బృందం పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు తీసుకొచ్చేందుకు చర్యలు

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాలు సకాలంలో రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తెలిపారు. 2018-19 విద్యా సంవత్సరంలో జూన్‌లో పాఠశాలలు ప్రారంభించే సమయానికి హైస్కూల్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో పాఠ్య పుస్తకాలు అందిస్తామన్నారు.

6 MAY 2018

## దడల రమణయ్యకు ఘన నివాళి



**యానాం/ప్రజాన్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు దడల రమణయ్య వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట గల రమణయ్య కాంస్య విగ్రహానికి ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ మద్దింశెట్టి ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ గుజ్జు గౌరీ సరోజిని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కొనియాడారు. సమాచారం ప్రచార శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గూటం రాంబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

6 MAY 2018

## యానాంలో పోలీసు పరేడ్

ప్రజాశక్తి - యానాం

యానాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గిడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించే మంత్లీ పరేడ్ జీఎంసి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మంత్లీ పరేడ్‌లో అన్ని విభాగాల పోలీసులతోపాటు ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు. పరేడ్‌లో కవాతులు చేయడం, గాలిలో రైఫిల్ ఫైరింగ్, మార్చ్‌పాస్ట్ నిర్వహించారు.

Registrar of Newspapers of India Regd.No.40939/86

**జనమిత్ర చందా వివరాలు**

| | |
|---|---|
| [illegible] | రూ.3/- |
| [illegible] వార్షిక చందా | రూ.200/- |
| [illegible] వార్షిక చందా | రూ.250/- |
| [illegible] | రూ.300/- |

JANAMITRA WEEKLY



# పెట్రోల్ బంకులకు ముసలం




# రీజెన్సీ కార్మికుల మేడే ర్యాలీ



# దళిత స్త్రీకి పుదుచ్చేరిలో దేవాలయ ప్రవేశం నిరాకరణ





పుదుచ్చేరికి 25 కి.మీ. దూరంలో ఉన్న ఒక కుగ్రామంలో శ్రీ కామాచ్చి సమేత భూలోకేశ్వర్ ఆలయములోనికి ఒక దళిత స్త్రీకి ప్రవేశం నిరాకరించింది. వినక్కో వంచించిన సంఘటన దావానలంలా పుదుచ్చేరి ప్రాంతమంతా వ్యాపించినది. రాధా (30 ఏండ్లు) మదినంపేట దళిత కాలనీ వాస్తవ్యురాలు. ఈ దేవాలయానికి వెళ్ళగా, ఆమెను ముందుకు కొందరు దుర్భాషల్తో వెంటనే ఈ ప్రాంగణాన్ని వదిలి బయటికి వెళ్ళాలని, మీ దేవాలయానికి వెళ్ళి అక్కడ పూజలు చెయ్యాలని ఆమెను బల వంతంగా బయటికి పంపించేశారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో విశేష ప్రచారం పొందినది. కునిచియంపేట్ గ్రామస్తులు, ద్రౌపదమ్మ ఆలయం మరియు కామచ్చి సమేత బూలోకేశ్వర దేవాలయంలో చాలా పవిత్రంగా పూజలు చేస్తారు. 20 రోజులు జరిగే ఈ ఉత్సవాలలో మహాభారతం ప్రవచనాలు జరుపుతారు. ఈ కాలనీ నుండి చాలామంది దళితులు ఈ ఆలయాలకు వెళతారు గాని, గుడి బయటి నుండి పూజలు సమర్పించి వెళ్ళిపోతారు. దేవాలయంలోనికి వెళ్ళే ధైర్యం ఎవరు చెయ్యలేరు - అంటరానితనం పాటిస్తూ, దళితులను ఆలయంలోనికి రానివ్వక పోవడం ఇక్కడ ఆచారంగా ఈ నీచ కులాలు భావిస్తున్నారు అని రాధా చెప్పారు. ఈ ఏడాది ద్రౌపది కళ్యాణం చూడాలని నా మనస్సు కోరుతుంది - 15 రోజుల పాటు ఈ కళ్యాణం జరుగుతుంది. కళ్యాణం ఆదివారం వచ్చింది. దేవాలయంలోనికి వెళ్ళాను. పూజా కార్యక్రమం ఇంకా ప్రారంభించలేదు. ఒక వ్యక్తి వచ్చి, ఈ గుడి వదిలి బయటికి వెళ్ళాలని ఆదేశించాడు - మీ కులస్తులకు ఇక్కడ స్థానం లేదని అన్నాడు. మీ దేవాలయానికి వెళ్ళు - ఇక్కడికి ఎందుకొచ్చావు అని పలికాడు. నాకు నచ్చిన దేవుడిని పూజించుకోడానికి ఇక్కడికి వచ్చానని బదులిచ్చాను. అప్పటికి చాలామంది నా చుట్టూ చేరి, నన్ను బలవంతంగా బయటికి పంపడానికి కొందరు ఆడ వాళ్ళను తీసుకొచ్చారు. నేను వెళ్ళనని తేల్చిచెప్పాను. ఆడ-మగ అందరు బల వంతముగా నన్ను బయటికి కొట్టడానికి ప్రయత్నించారు. కానీ నేను ఆరతి కర్పూరం అర్చకుడికి డబ్బులు సమర్పించిన తరువాత ఆలయము నుండి నేనే బయటికి వచ్చానని ఆమె చెప్పారు - తన వృత్తులైన తల్లితో రాధా ఆ గ్రామంలోనే చిన్న గుడిసెలో నివసిస్తుంది. దినసరి కూలితో జీవిస్తుంది. ఈ కాలనీ అంతా గుడిసెలే. గత 6 ఏళ్ళ క్రితం ఒకసారి ఈ దేవాలయానికి వెళ్ళి పూజలు చేసాను. నీ కులం తక్కువ గనుక, ఈ ఆలయానికి రావద్దని చెప్పారు." ఈ ఆలయం పుదుచ్చేరి ప్రభుత్వం ఆధీనంలో ఉంది. ప్రభుత్వం అధికార్లు అధ్యక్షం వహిస్తున్నారు. ఇది ప్రయివేటు ఆలయం కాదు. దళితులకు సర్వహక్కులు ఉన్నాయి. అయినా ఆ ఆలయానికి పోలేపోయాము. మా ఆలయం మాకు ఉంది. మా గ్రామస్తురాలను బయటికి పంపే హక్కు ఎవరికి లేదు. పంపిన వారిమీద ప్రభుత్వ చర్యల కొరకు ఉద్యమం చేస్తాం. తాడో పేడో తేలుస్తాం అని గ్రామ పెద్ద ఒకరు యుద్ధానికి సిద్ధమని ప్రకటించారు. 18 రోజులు ఉత్సవాలు జరుగుతున్నాయి. దళితులకు ఒకరోజు ప్రత్యేకముగా కేటాయించమని దేవాలయ కమిటీకి, అధికారికి చెబుతూనే ఉన్నాము. ప్రత్యేక అవకాశం ఇవ్వనందున రాధమ్మ పూజ చెయ్యడానికి వెళ్ళింది. ఆమెను బయటికి పంపడం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ ఆలయంలో కేవలం వన్నియార్లు, రెడ్డియార్లు, ముదలియార్లు ఇతర హిందూ కులాల వారు మాత్రమే పూజలు చేస్తారు. హిందువులైన ఆదిద్రావిడ ప్రజలను నిరాకరిస్తున్నారు అని గ్రామపెద్ద విరుచుకు పడ్డారు.

**ఫిర్యాదు నిరాకరణ:**

ఈ దేవాలయాల బోర్డు అధ్యక్షుడు అరుణ్‌ప్రకాశ్ వివరణ ఇస్తూ గత 18 రోజులుగా, ఈ గ్రామంలో 18 కుటుంబాలు పూజా పునస్కారాలు నిర్వ హించుకుంటున్నారు. ఆయా కుటుంబ ఆర్థిక స్థితిగతుల ప్రకారం ప్రతిరోజూ పూజలు జరుగుతాయి. ఉదయం అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం గ్రామ సంకీర్తన చేస్తారు. ఏ రోజు ఏ కుటుంబం ఆ పూజ చేస్తారో వారే ఆరోజు కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఇది సంప్రదాయం. ఈ భక్తులు పూజకు వచ్చినరోజు అపార్థం చేసుకుని వచ్చారు. ఈ దేవాలయంలో కుల వివక్షతకు తావులేదు. ఈ గ్రామంలో గల దళితులు ఈ దేవాలయానికి రారు. వారు ఎప్పుడొచ్చినా ఎవరు వారిని అడ్డం చెప్పే పరిస్థితి లేదు. సంఘటన జరిగిన రోజు నేను ఊర్లో లేను, ఏమి జరిగిందో వీడియో క్లిప్ చూస్తే గాని చెప్పలేను. అన్ని కులాలు ఈ గ్రామంలో ప్రశాంతంగా జీవిస్తున్నాయని వివరణ ఇచ్చారు.

**దళితులకు ప్రత్యేక ఆలయం:**

మన్నాడిపేట్ జనరల్ నియోజక వర్గంలోని కునిచంపేట గ్రామ జనాభా కేవలం 4600 ఉన్నా ఇందులో 40% వన్నియార్లు, 300 కుటుంబాలు దళితులు - మిగిలినవారు ఉన్నత వర్గాలైన రెడ్డియార్లు ముదలియార్లు, నాయుళ్ళు ఉన్నారు. దళితులు "ప్రత్యేకం"గా వారి కోలనీ వారికుంది. వారికి దేవుడు, స్మశానం, అన్ని ప్రత్యేకముగా ఉన్నాయి కాలనీలో వినాయక దేవాలయం ఉంది. సవర్ణ హిందువులకు మరో వినాయక దేవాలయం ఉంది. అయినంత మాత్రాన మేము సవర్ణ హిందూ దేవాలయంలోనికి ఎందుకెళ్ళరాదు. మా ఆలయానికి ప్రభుత్వం పైసా ఇవ్వదు. ఊర్లో ఆలయానికి లక్షలు లక్షలు కుమ్మరిస్తున్నారు. మేము గ్రామస్తులైనందున మాకు ఆలయ కార్యక్రమాలలో భాగం లేదా? - ఈ ఆలయ ప్రవేశం సమానత్వ సాధన కొరకే ఎవరి విశ్వాసం వారిదని కాలవరాయన్ మాజీ శాసన సభ్యుడు చెప్పాడు - ఈ ఆలయంలోనికి దళితులను రానివ్వకుండా ఈ గ్రామపెత్తందార్లు సొంత చట్టం చేసుకున్నారు. దీనికి ఎదిరిస్తాం. ఈ అమ్మాయి వ్యవస్థను ఎదిరించినది - మావద్ద డబ్బు లేదు. బలం లేదు. గ్రామంలో పోలీసు రక్షణ పెట్టండి - ఆమెను ఆలయం నుండి బయటికి పంపిన వాళ్ళు వన్నియార్లు - వీరి నుండి రక్షణ కావాలి. మేము ఫిర్యాదు చెయ్యం - ఏమి చేస్తారో ప్రభుత్వం చెయ్యమనండి అంటూ కాలవరాయన్ అధికార్లపై విరుచుకు పడ్డారు శాసనసభ్యుడు.

**ఆరోపణను ఖండించారు:**

మన్నాడిపేట నియోజకవర్గం శాసన సభ్యుడు టీపీఆర్ సెల్వం - ఈ గ్రామంలో అస్పృశ్యత ఉండడానికి తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. సోషల్ మీడియాలో కొందరు దుండగులు లేని సంఘటనను పెద్దీ ప్రజలను రెచ్చ గొడుతున్నారని చెప్పారు. అదే విధముగా ఈ గ్రామంలో కుల వ్యత్యాసం కూడా నేను చూడలేదు. దళితులు ఈ ఆలయంలో పూజలు చెయ్యడం నేను చూసాను. దేవాలయంలోనికి వెళ్ళిన దళిత మహిళ పట్ల వివక్షత కనిపిస్తుంది. ఇరు కులాల పెద్దలతో చర్చించి సమస్య పరిష్కరిస్తానని సెల్వం చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు స్వామినాథన్ ఈ సంఘటనను ఖండించారు. అస్పృశ్యత స్పష్టంగా గ్రామంలో తాండవిస్తుంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ఎస్సీ / ఎస్టీ అత్యాచారం నిరోధక చట్టం క్రింద కేసు నమోదు చెయ్యాలని స్వామినాథన్ డిమాండు చేసారు.

సమస్య ఇంకా ఒక కొలిక్కి రాలేదు. కథ నడుస్తుంది.